## బీసీ ఆధ్వర్యంలో భారీ అభినందన సభ



5

కెరటం
( సామాన్యుడి ఆయుధం ) న్యూస్
శనివారం 05 ఏప్రిల్ 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# రాష్ట్రంలోని ఔట్ సోర్సింగ్.. ఉద్యోగుల భద్రతకు భరోస

- ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం సానుకూలం
- ఆప్షన్లతో వస్తున్న జీపీవోలు సర్వీసు పరమైన అభద్రతకు గురికావద్దు
- గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు రెవెన్యూ వ్యవస్థ పునర్నిర్మాణం
- రైతులకు మెరుగైన సేవలు, ఉద్యోగులకు పెద్ద ఎత్తున పదోన్నతులు
- సీఎం రేవంత్ రెడ్డికి, రెవెన్యూ శాఖ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు
- ఉమ్మడి కరీంనగర్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి



**జగిత్యాల బ్యూరో, కెరటం న్యూస్**

ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఉద్యోగ భద్రతకు సమీప భవిష్యత్తులోనే ఓ భరోస దొరుకుతుందని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి అన్నారు. ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఈ అంశంపై త్వరలోనే ప్రభుత్వ పెద్దలు ఒక నిర్ణయం తీసుకుంటారన్నారు. మిగతా 2లో..

## ఓబీసీల దీక్షకు సంఘీభావం తెలిసిన ఎంపీలు వద్దిరాజు, సురేష్ రెడ్డి

5




## ఖమ్మంలో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల ధర్నా


- టెర్మినల్ లీవ్ ఎన్ క్యాష్మెంట్ ను వెంటనే చెల్లించాలి
- 2017,2021 పే స్కేల్ ఏరియర్స్ వెంటనే చెల్లించాలి
- ఈపీఎస్ కాంట్రిబ్యూషన్ చెల్లించాలి, హయ్యర్ పెన్షన్ కు అర్హత కల్పించాలి

3



## సమగ్రాభివృద్ధే మంత్రి తుమ్మల లక్ష్యం

- మేయర్ నీరజ




4

# రాష్ట్రంలోని ఔట్ సోర్సింగ్.. ఉద్యోగుల భద్రతకు భరోస

**జగిత్యాల బ్యూరో, కెరటం న్యూస్**

ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఉద్యోగ భద్రతకు సమీప భవిష్యత్తులోనే ఓ భరోస దొరుకుతుందని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి అన్నారు. ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఈ అంశంపై త్వరలోనే ప్రభుత్వ పెద్దలు ఒక నిర్ణయం తీసుకుంటారన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన సభ శు క్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగింది. ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జేఏసీ చైర్మెన్ వి.లచ్చిరెడ్డి మాట్లాడుతూ ఆప్షన్ల ద్వారా రెవెన్యూ శాఖలోకి వస్తున్న జీపీవో (గ్రామ పరిపాలన అధికారి)లు సర్వీసుపరమైన అభద్రతకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం జీపీవో పోస్ట్ కొత్తగా క్రియేట్ చెసిందని, అన్ని ప్రభుత్వ ఉద్యోగులకు వచ్చినట్లుగానే పదోన్నతులు







వస్తాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు రెవెన్యూ వ్యవస్థ పునర్నిర్మాణ మైతుందన్నారు. ఆప్షన్ల ద్వారా నియామకం అవుతున్న జీపీవోలందరికీ కామన్ సర్వీస్ ఉంటుందన్నారు. అలాగే ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి వచ్చిట్లుగానే ప్రతి జీపీవోకు పదోన్నతులు వస్తాయన్నారు. ప్రజా ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టంతో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు. రాష్ట్రంలో రైతులకు మెరుగైన సేవలు అందడంతో పాటు, రెవెన్యూ ఉద్యోగులకు పెద్ద ఎత్తున పదోన్నతులు వస్తున్నాయన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒకరు చొప్పున గ్రామ పరిపాలన అధికారులను నియామకం చేయడం వలన రైతులకు రెవెన్యూ సేవలు చెరువ కావడంతో పాటు రెవెన్యూ శాఖ ఉద్యోగులకు పెద్ద ఎత్తున పదోన్నతులు లభిస్తున్నాయన్నారు. దీంతో క్రమంగా రెవెన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు. అయితే భూ సమస్య లు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దే%శీ%దుకు రెవెన్యూ ఉద్యోగులు పునరంకితం కావాలన్నారు. భూ భారతి చట్టంతో రెవెన్యూ శాఖ బలోపేతం కావడంతో పాటు రైతులకు గ్రామ స్థాయిలోనే భూ సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. గ్రామ స్థాయిలోనే రెవెన్యూ సేవలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం 10,954 మంది గ్రామ పాలన అధికారులను వ్యక్తిగత ఆప్షన్ల ద్వారా నియామకం చేస్తుందన్నారు. రెవెన్యూ ఉద్యోగుల ఆకాంక్షకు ప్రభుత్వ సహకారం తోడవడంతో రెవెన్యూ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను సాదించుకున్నామన్నారు. అయితే రాష్ట్రంలో లబ్ధిదారులకు సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందించేందుకు రెవెన్యూ ఉద్యోగులు అత్యంత బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. ప్రభుత్వ సహకారంతో దేశ చరిత్రలోనే తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సాదించామన్నారు. అలాగే గతంలో ధరణిలో తహశీల్దార్లకు, ఆర్డీఓలకు, అడిషనల్ కలెక్టర్లకు అధికారాలు లేని కారణంగా రైతుల సమస్యలు సత్వరం పరిష్కరించే పరిస్థితి లేదన్నారు. కానీ త్వరలోనే అమల్లోకి రాబోతున్న భూ భారతి చట్టంలో తహశీల్దార్లకు ఆర్డీఓలకు, అడిషనల్ కలెక్టర్లకు అధికారాల వికేంద్రీకరణ జరిగిందన్నారు.

భూ భారతి చట్టం ద్వారా రాష్ట్ర రాజధానిలోని సీసీఎల్ఏ నుండి గ్రామ పరిపాలన అధికారి వరకు అధికారాల వికేంద్రీకరణ జరగడంతో భూ సమస్యలు సత్వరం పరిష్కారం అవుతాయన్నారు. జీపీవోల వలన రైతులకు గ్రామ స్థాయిలో సేవలు అందడంతో పాటు సత్వర సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అర్హుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందన్నారు. ప్రజా పాలనలో ప్రభుత్వం ఒకవైపు రెవెన్యూ వ్యవస్థ బలోపేతం చేస్తూనే... మరోవైపు రైతులకు, ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలను క్షేత్రస్థాయిలోనే అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్లులకు త్వరలోనే మోక్షం లభిస్తుందని ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి. లచ్చిరెడ్డి తెలిపారు. ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం ఉదయం ప్రజాభవన్ లో తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను డిప్యూటీ సీఎం కు వివరించడం జరిగిందన్నారు. ఇందులో ప్రధానంగా ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ తో పాటు రాష్ట్ర స్థాయిలో మా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ అనివార్యత ను వివరించడం జరిగిందని తెలిపారు. జేఏసీ వినతిపై డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క గారు, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారితో పాటు, రాష్ట్ర మంత్రివర్గం, రెవెన్యూ శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ గారు మరియు ప్రభుత్వ పెద్దల, ఇతర ఉన్నతాధికారులందరి సహకారంతో అనతి కాలంలోనే అనేక చారిత్రిక విజయాలను తెలంగాణ ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో సొంతం చేసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు కొండంత అండగా నిలిచిన ప్రభుత్వానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్న అన్నారు.

ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం ఉందన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని అన్ని శాఖల ఉద్యోగులకు అండగా నిలుస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వ సహకారంతో అనేక విజయాలు సాధించి రెట్టించిన ఉత్సాహంతో ప్రభుత్వ ఉద్యోగులు ప్రజా సంక్షేమానికి పునరంకితం కావాలని ఆయన ఆకాంక్షించారు. వీటితో పాటు రెవెన్యూ ఉద్యోగులుగా మనం ఎదుర్కొంటున్న ఇబ్బందులు, మనం కోరుకుంటున్న సంక్షేమం, ఇతర శాఖాపరమైన పదోన్నతులు, బదిలీలు మరియు సీనియారిటీ అంశాల గురించి మనమంతా ఒక చోట కలిసి చర్చించుకోవాల్సిన సందర్భం ఆసన్నమైందన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాలను యూనిట్‌గా తీసుకొని మనందరం ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. సమీప భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించుకుంటామని జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి దీమా వ్యక్తం చేశారు.

**క్షేత్రస్థాయికి రెవెన్యూ సేవలు...**

గతంలో తెలంగాణ ప్రాంతంలో రెవెన్యూ వ్యవస్థ గ్రామ సచివాలయ కేంద్రంగా ఉండేదని, భూ రికార్డులు కూడా గ్రామ పంచాయతీ కార్యాలయం లోనే ఉండేవన్నారు. రైతులకు ఏ భూ సమస్య వచ్చినా గ్రామ స్థాయిలోనే పరిష్కారం అయ్యేదని, కానీ ఎన్టీఆర్ ప్రభుత్వంలో రెవెన్యూ పరిపాలన సంస్కరణలతో పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేసి రెవెన్యూ వ్యవస్థను మండల కేంద్రాలకు మార్చారన్నారు. తదనంతరం రాజశేఖర్ రెడ్డి మళ్లీ గ్రామ రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించారన్నారు. అయితే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన భూ సంస్కరణలతో ఏకంగా భూ సమస్యల పరిష్కార వేదిక జిల్లా కేంద్రానికి చేరడంతో రైతుల ఇబ్బందులు వర్ణనాతీతం అన్నారు. అయితే తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో మళ్లీ గ్రామీణ స్థాయి రెవెన్యూ వ్యవస్థ క్రమంగా బలోపేతం అవుతుందని లచ్చిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

**తక్కువ సమయంలోనే ఎక్కువ విజయాలు... డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రామకృష్ణ**

తక్కువ సమయంలోనే ఎక్కువ విజయాలు సాదించామని డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రామకృష్ణ అన్నారు. స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టుల సంఖ్యను పెంచడం, గ్రామ స్థాయిలో రెవెన్యూ సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు గ్రామానికో అధికారి చొప్పున 10,954 జీపీవో పోస్టుల ఏర్పాటు మనకు అతిపెద్ద విజయాలని ఆయన అభివర్ణించారు. అలాగే వేరువేరు జిల్లాలకు బదిలీ అయిన ఉద్యోగులను తిరిగి సొంత జిల్లాలకు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. సుమారు 10 ఏళ్ల తర్వాత 330 మందిని అధికారికంగా అవుట్‌సోర్సింగ్ టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లుగా గుర్తించడం జరిగిందన్నారు.

**గతంలో రెవెన్యూ వ్యవస్థ చిన్నాభిన్నం-టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు బాణాల రాంరెడ్డి**

గతంలో రెవెన్యూ వ్యవస్థ చిన్నాభిన్నంఅయ్యిందన్నారు. అలాగే జీఓ నం.317 రాష్ట్రంలో ఉద్యోగులుగా ఉన్న భార్యాభర్తలకు సైతం చెట్టుకొక్కరికి పుట్టకొక్కరికి పోస్టింగ్ లు ఇచ్చారన్నారు. వీఆర్వో, వీఆర్ఏ జీవితాలను చిన్నాభిన్నం చేశారన్నారు. జేఏసీ ఉద్యమ ఫలితంగా ఉద్యోగుల ఆంక్షలను, 317 జీవోలోని నిబంధనలను ప్రభుత్వం సడలించిందన్నారు. ముఖ్యంగా స్పౌజ్, మెడికల్, తదితర కోణాలలో ప్రభుత్వం ఉద్యోగుల బదిలీలకు అవకాశం కల్పించిందన్నారు. 61 సంవత్సరాలు పై బడిన వీఆర్ఏలను సర్దుబాటు చేసి ఆ కుటుంబాలకు న్యాయం చేసేలా, అలాగే కారుణ్య నియామకాలను చేపట్టేలా ప్రభుత్వంపై వత్తిడి తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నాము. ఈ ఆత్మీయ సమ్మేళనంలో డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, కోశాధికారి వెంకట్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు చల్ల శ్రీనివాస్, టీజీటీఏ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, టీజీటీఏ మహిళా విభాగం అధ్యక్షురాలు పి. రాధ, సీసీఎల్ఏ అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణ చైతన్య, రాంబాబు, కోశాధికారి మల్లేశం, టీజీఆర్ఎస్ఏ మహిళా విభాగం అధ్యక్షులు సుజాత చౌహాన్, టీజీటీఏ ఉపాధ్యక్షులు పాల్ సింగ్, పూర్వపు వీఆర్వోల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేందర్ రావు, కరీంనగర్ అడిషనల్ కలెక్టర్ లక్ష్మికిరణ్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్, ఉమ్మడి కరీంనగర్ నగర్ జిల్లా టీజీటీఏ అధ్యక్ష, కార్యదర్శులు, టీజీఆర్ఎస్ఏ అధ్యక్షులు రాముడు, ఆనంద్, మురళి, తహసీల్దార్లు నరేందర్ గౌడ్, రాజేశ్వరి, సుజాత, పుష్పలత, సరిత, డిప్యూటీ తహసీల్దార్ కిషన్, టీజీఆర్ఎస్ఏ నాయకులు సీహెచ్ భూమయ్య, అసోసియేట్ ప్రెసిడెంట్ కే. విష్ణు, నాయకులు నరేందర్, కిరణ్ కుమార్ రాకేష్, పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని రెవెన్యూ ఉద్యోగులు అధిక సంఖ్యలో ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల ధర్నా

- టెర్మినల్ లీవ్ ఎన్ క్యాష్మెంట్ ను వెంటనే చెల్లించాలి
- 2017,2021 పే స్కేల్ ఏరియర్స్ వెంటనే చెల్లించాలి
- ఈపీఎస్ కాంట్రిబ్యూషన్ చెల్లించాలి, హయ్యర్ పెన్షన్ కు అర్హత కల్పించాలి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఆర్టీసీ సంస్థ అభివృద్ధి కోసం దశాబ్దాల పాటు చాలీచాలని జీతాలతో పనిచేసి వయసు పరిమితులు రీత్యా ఉద్యోగ విరమణ చేసిన తమకు జీవనం భారంగా మారిందని ఆర్టీసీ సంస్థ నుండి తమకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని,ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యలన్నింటినీ వెంటనే పరిష్కరించాలని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (ఆప్రా) ఖమ్మం జిల్లా అధ్యక్షులు తూము నరసింహారావు,ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు జె.నాగేశ్వరరావు లు ఆర్టీసీ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం ఖమ్మం ఆర్టీసీ డిపో వద్ద స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్-ఎస్ డబ్ల్యూ ఎఫ్(సిఐటియు అనుబంధం) డిపో కమిటీ అధ్యక్షులు పగిళ్ళపల్లి నరసింహారావు అధ్యక్షతన జరిగిన ధర్నాలో తూము నరసింహారావు,జె నాగేశ్వరరావు లు మాట్లాడారు.స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జరిగిన ధర్నా కార్యక్రమంలో నరసింహారావు, నాగేశ్వరరావు లు ప్రసంగిస్తూ,గత మూడు సంవత్సరాలుగా రిటైర్డ్ అయిన ఉద్యోగులకు చెల్లించాల్సిన టెర్మినల్ లీవ్ ఎన్ క్యాష్మెంటు ను వెంటనే చెల్లించాలని, 2017,2021 వేతన సవరణ బకాయిలను ఏరియర్స్ తో సహా వెంటనే చెల్లించాలని,



అదేవిధంగా ఎంప్లాయీస్ పెన్షన్ స్కీమ్(ఈపీఎస్) బకాయిలను చెల్లించి విశ్రాంత ఉద్యోగులందరూ హయ్యర్ పెన్షన్ పొందే అవకాశం కల్పించాలని,రిటైర్డ్ ఉద్యోగుల భార్యా భర్తలు ఇద్దరికీ సూపర్ లగ్జరీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యానికి అనుమతించాలని,రిటైర్డ్ ఎంప్లాయిస్ మెడికల్ ఫెసిలిటీ స్కీమ్ (ఆర్ఇఎంఎస్)లో ఉద్యోగి మరియు స్పౌజ్ వైద్యానికి ఉమ్మడిగా 20 లక్షల వరకూ పెంచాలని,విశ్రాంత ఉద్యోగులకు కనీస పెన్షన్ 9000 ల రూపాయలుగా నిర్ణయించాలని,ఈపీఎఫ్ చెల్లింపుకు కరువుభత్యం,వేతన ఒప్పందాలను లింకు చేయాలని,హయ్యర్ పెన్షన్ కోసం ఈపీఎస్ డబ్బులు చెల్లించినప్పటికీ హయ్యర్ పెన్షన్ పొందలేని వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని,హయ్యర్ పెన్షన్ కోసం డిమాండ్ నోటీసు వచ్చి తెలియక అవకాశం కోల్పోయిన వారికి మరొక అవకాశం కల్పించాలని,ఆర్టీసీ ఉద్యోగం నుండి రిటైర్ అయిన తర్వాత ఏ విధమైన ప్రభుత్వ పెన్షన్ లేనందున రిటైర్డ్ అయిన ఆర్టీసీ ఉద్యోగులందరికీ తెల్లరేషన్ కార్డులు,ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు.

**సమస్యలు పరిష్కరించాలంటూ డిపో మేనేజర్ కార్యాలయంలో వినతిపత్రం**

ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యలన్నిటినీ వెంటనే పరిష్కరించాలని కోరుతూ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం డిపో కమిటీ ఆధ్వర్యంలో డిపో మేనేజర్ కార్యాలయంలో అసిస్టెంట్ మేనేజర్ (పర్సనల్)వీరన్న కు అందజేశారు. ఈ సందర్భంగా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం రీజనల్ ప్రచార కార్యదర్శి తోకల బాబు ప్రసంగిస్తూ,చాలీచాలని జీతాలతో ఆర్టీసీ సంస్థ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేశామని,మేము పని చేయడానికి మా కుటుంబ సభ్యులు కూడా సహకరించి వారూ త్యాగం చేశారని గుర్తు చేశారు.ఉద్యోగ విరమణ చేసి వృద్ధాప్యంలో ఉన్న మాకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని, యాజమాన్యం వెంటనే విశ్రాంతి ఉద్యోగుల సమస్యలన్నీ పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు పిలుపునిచ్చిన స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకత్వానికి విశ్రాంత ఉద్యోగులందరి తరపున తోకల బాబు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తు లోనూ విశ్రాంతి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం జరిగే ఆందోళనల్లో పాల్గొనటానికి అందరూ సిద్ధంగా ఉండాలని విశ్రాంతి ఉద్యోగులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం రీజినల్ సహాయ కార్యదర్శి వి.రమేష్ డిపో కమిటీ అధ్యక్షులు పగళ్లపల్లి నరసింహారావు, సహాయ కార్యదర్శి గద్దం వెంకటయ్య, ఉపాధ్యక్షులు బుగ్గవీటి లింగమూర్తి, ఆర్గనైజింగ్ కార్యదర్శి మద్దెల బాబు, నాయకులు ఖయ్యూం, యండి గౌస్ ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు ఆర్.వీరభద్రయ్య, కీసర వెంకటరెడ్డి,ఆకుతోట శ్రీనివాసరావు, రంగా రామారావు, కె.మధుసూధన రావు, ఉర్లుగొండ వెంకన్న,షేక్ బాషా, యండి అహ్మద్, చుట్టకుదుళ్ల రఘు, పొగాకు వెంకటకృష్ణ,బంగారు గురుబ్రహ్మాచారి, వరయ్య, జె.వెంకటేశ్వర్లు, ఎఆర్ ప్రసాద్, పి.ఆర్.వి రావు, ఎన్ ఎన్ రావు, ఏఎస్ రావు, కేఎస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ సవరణల బిల్లుతో పెన్షనర్లకు ప్రమాదం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

కేంద్ర ప్రభుత్వం త్వరలో తీసుకురాబోతున్న పెన్షన్ సవరణల బిల్లుతో పెన్షనర్లకు తీవ్ర ప్రమాదం ఏర్పడబోతున్నదని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ళ సీతారామయ్య మరియు రాష్ట్ర కార్యదర్శి ఎం శరత్ బాబు ఆందోళన వెలిబుచ్చారు నేడు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యవర్గ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. పెన్షన్ సవరణల బిల్లును వెంటనే ఉపసంహరించాలని లేనిచో కేంద్ర రాష్ట్ర వ్యాప్తంగా పెన్షనర్లు ఉద్యమ బాట చేపట్టనున్నట్లు తెలిపారు. పెన్షనర్లను పాత కొత్త పెన్షనర్లుగా విడదీయడం ప్రజాస్వామికమని సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పులకు విరుద్ధమని అన్నారు.. పెన్షన్ సవరణల బిల్లులో ఉద్యోగి పదవీ విరమణ తేదీ ఆధారంగా వారిని వేరు చేయడం పెన్షనర్ల హక్కులను హరించడమే అని అన్నారు పెన్షనర్ల పెన్షన్ కు కోతపెట్టే ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెన్షనర్లతోపాటు ఉద్యోగ ఉపాధ్యాయ లతో కలిసి అఖిల భారత స్థాయిలో ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మేదరమెట్ల సుబ్బయ్య కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టి మాట్లాడుతూ పెన్షనర్లకు అన్ని ప్రభుత్వ మరియు కార్పొరేట్ ఆసుపత్రులలో నగదు రైతు వైద్యం అందించాలని అందుకు పెన్షనర్ల బేసిక్ పే నుండి కొంత మొత్తాన్ని ఇవ్వటానికి అంగీకరించినప్పటికీ ప్రభుత్వం మీన వేషాలు లెక్కిస్తూ పెన్షనలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నదని అన్నారు. ఖమ్మం జిల్లా మెడికల్ బోర్డులో డింగ్ లో ఉన్న పెన్షనర్ల మెడికల్ బిల్లులను వెంటనే మంజూరి చేయాలని ఖమ్మం నగరంలో ఎస్ టి ఓ కార్యాలయాన్ని ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అన్నారు. అనంతరం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ పెన్షనర్ల హక్కుల సాధన కోసం ఉద్యమం తప్పదని అన్నారు. జిల్లా కోశాధికారి డికేశర్మ ఆర్థిక నివేదికను ప్రవేశపెట్టారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి తాళ్లూరు వేణు ఉపాధ్యక్షులు బి ఉపేందర్ రావ్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి సాంబశివరావు డి రఘుపతి రెడ్డి ఎస్ పూర్ణచందర్రావు పి రాజారావు కూతురు కృష్ణమూర్తి చెల్లి బాబురావు జగన్మోహన్రావు తదితరులు పాల్గొన్నారు. కార్యవర్గ సమావేశంలో కూసుమంచి నేలకొండపల్లి వైరా తల్లాడ ఏన్కూరు కల్లూరు సత్తుపల్లి పెనుబల్లి మధిర ఖమ్మం నగరంలోని నాలుగు శాఖల బాధ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్‌లో సంబురంగా...

- గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శుక్రవారం ఐదో తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు సంబరంగా నిర్వహించారు. పాఠశాలలో ఐదవ తరగతి పూర్తిచేసిన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాలను అందజేశారు. నర్సరీ తరగతి నుంచి 5వ తరగతి వరకు గత ఎనిమిది సంవత్సరాలుగా తమ పాఠశాలలో విద్యను అభ్యసించి ఐదవ సంపూర్ణ విద్యాభ్యాసాన్ని ముగించుకున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ ఉత్సవంలో సాంప్రదాయ సిద్ధంగా పట్టాలను అందించారు . ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ తమ పాఠశాల నిర్వహించిన దశాబ్ద కాలంలో విద్యార్థులకు బాల్య విద్యాభ్యాసాన్ని శతాబ్ది కాలం గుర్తుండేలా విద్యార్థులను ఆల్ రౌండర్లుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. తమ పాఠశాలలో నర్సరీలో చేరి ప్రస్తుతం ఐదవ తరగతి విద్యాభ్యాసాన్ని ముగించుకున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలను నిర్వహించడం







వారికి చిరస్థాయిలో గుర్తుండేలా చేస్తున్నదని పేర్కొన్నారు.

తమ పాఠశాలలో విద్యార్థులకు అన్ని రకాల విద్యను, సహ పాఠ్యాంశాల్లో నిష్ణాతులుగా తీర్చిదిద్దడానికి ప్రత్యేక విద్యా ప్రణాళికతో కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం జాతీయ సైన్స్, మ్యాథ్స్ ఒలంపియాడులో ప్రతిభ చూపిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లను పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య అందజేశా రు. రంగోత్సవ్ సెకండ్ లెవెల్ పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.

## వేసవిలో బాటసారుల దాహార్తి తీర్చడం హర్షణీయం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలోని త్రి టౌన్ ప్రాంతంలో ట్రంక్ రోడ్ లో గల చలివేంద్రాన్ని ప్రారంభించి ఏర్పాటుచేసిన శ్రీ కాజీపాక విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. వేసవిలో నిత్యం రద్దీగా ఉండే ట్రంక్ రోడ్ ప్రాంతంలో చలివేంద్రం ఏర్పాటు చేయటం, ఎల్లవేళలా చల్లటి మంచినీరు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రం బాలగంగాధర్ తిలక్, కన్నం ప్రసన్న కృష్ణ, నాల్లం సతీష్, తారక రామ కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు మహంకాళి మల్లికార్జున్ రావు,అధ్యక్షులు కేసగాని రవి, దుంప పూర్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి గంగవరపు శ్రీనివాసరావు, గన్న శ్రీనివాసరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మేకల మల్లిబాబు



**కామేపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి**

కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన గుగులోతు వీరన్న, విజయ ల కుమారుడు చి : వినోద్ కుమార్ చి ల సౌ స్వాతి ల వివాహ రిసెప్షన్ లో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని అక్షింతలు వేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈనెల 15వ తారీకు వరకు బీసీ ఎస్సీ ఎస్టీ యువతీ యువకులు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినరాజీవ్ యువ వికాసం పథకం ద్వారా లబ్ధి పొందుటకు దరఖాస్తులు చేసుకోవాలని, అంతేకాకుండా రెవెన్యూ వ్యవస్థను గ్రామాలలో పటిష్ట పరచడానికి, పారదర్శకమైన పాలన అందించడానికి ప్రతి గ్రామానికి గ్రామ పరిపాలన అధికారులను వ్రాత పరీక్షల ద్వారా శీఘ్రమే నియమించే అవకాశం ఉందని, దీనికి యువకులు సంసిద్ధత కావాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రతి పథకాన్ని సద్వినియోగపరచుకోవాలని, ఇంతకంటే అవకాశం మళ్ళీ రాదని, యువతకు ఉద్యోగ అవకాశాలు గాని, పేదలకు సగటు మానవునికి ఆర్థిక అభివృద్ధి జరగాలంటే అది కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గుగులోతు వీరన్న విజయ, సాయి, అద్వానీ అనిత, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు, బాదావత్ నాగరాజు, పాటిబండ్ల ప్రసాదు, దేరంగుల తిరపయ్య, బోడ గణేష్ బోడరాజు, ధరావత్ బీమా, శంకర్ మరియు తదితర బంధువులు యువకులు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకించాం...

- **ఎంపీలు వద్దిరాజు, సురేష్ రెడ్డి**

**ఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్**



వక్ఫ్ సవరణ బిల్లును తాము రాజ్యసభలో వ్యతిరేకించామని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్.సురేష్ రెడ్డి, డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్రలు చెప్పారు. ముస్లింల మనోభావాలను తమ పార్టీ బీఆర్ఎస్ మొదటి నుంచి గౌరవిస్తున్నదని,ఇక ముందు,ఎప్పటికీ కూడా గౌరవిస్తుందన్నారు. కాంగ్రెస్ అబద్ధాలు చెప్పి, అలవికాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందని వారు విమర్శించారు.ఢిల్లీ తెలంగాణ భవన్ శుక్రవారం మధ్యాహ్నం బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు సురేష్ రెడ్డి, రవిచంద్రలు విలేకరులతో మాట్లాడారు. ఋస్లింలకు వ్యతిరేకమైన వక్ఫ సవరణ బిల్లును బీఆర్ఎస్ రాజ్యసభలో వ్యతిరేకించిందని తెలిపారు. పార్లమెంట్‌లో బీఆర్ఎస్‌కు సంఖ్యాబలం తక్కువ ఉన్నప్పటికీ ప్రజల పక్షాన పోరాటంలో ముందడుగులో ఉన్నామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను బీఆర్ఎస్ ఎప్పటికప్పుడు ఎండగడుతున్నదని సురేష్ రెడ్డి, రవిచంద్రలు వివరించారు.ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ, బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలన్నింటిని బీఆర్ఎస్ ఎండగడుతున్నదని చెప్పారు.పార్లమెంటులో తమ పార్టీ సంఖ్యాబలం తక్కువ ఉన్నా కూడా కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను మాత్రం వ్యతిరేకిస్తూనే ఉన్నామన్నారు.అబద్ధాలతో కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిందని, అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆ అబద్ధాల పునాదులపైనే ప్రభుత్వాన్ని నడుపుతున్నారని విమర్శించారు.ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న బీజేపీని తాము అడుగడుగునా అడ్డుకుంటున్నామన్నారు. వక్ఫ సవరణ బిల్లు ముస్లింలకు మంచిదని వారు ఆలోచన చేసుంటే రంజాన్ పండుగకు ముందే పార్లమెంటులో ప్రవేశపెట్టి రంజాన్ తోఫా అని చెప్పుకునేవారని అభిప్రాయపడ్డారు.

# సమగ్రాభివృద్ధే మంత్రి తుమ్మల లక్ష్యం

- **మేయర్ నీరజ**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**



సమగ్ర అభివృద్ధి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లక్ష్యమని ఖమ్మం నగరపాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ తెలిపారు. తుమ్మల చొరవతో ఎన్నడూ లేని విధంగా జిల్లాలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు సూచన మేరకు ఖమ్మం నగరంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, కళ్యాణ లక్ష్మి చెక్కులు లబ్ధిదారి ఇంటి దగ్గరికి వెళ్లి పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఆయా డివిజన్లో జరిగింది. ట్రంక్ రోడ్ లోని వాసవి అమ్మవారి టెంపుల్ ముందు చలివేంద్రంను నీరజ ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో ఆమె మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న శ్రీ కాణిపాక విగ్నేశ్వర ఉత్సవ కమిటీ, తారకరామా ఆటోనగర్ వారిని ఆమె అభినందించారు. పనుల ఒత్తిడి కారణంగా రాష్ట్ర మంత్రి తుమ్మల కార్యక్రమాలకు రావడం కుదరక తమను సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయాల్సిందిగా సూచించారని ఆమె తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. నగరంలో ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకున్నామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. 32 డివిజన్ అవతార్ మెహర్ బాబా టెంపుల్ దగ్గర నుండి ప్రారంభమైన కార్యక్రమాలు 30, 31,33,35,48 డివిజన్లో ముగిసింది,స్థానిక ప్రముఖులు కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు ఎర్రం బాలగంగాధర్ తిలక్ 46 డివిజన్ కార్పొరేటర్ కన్న%శీ% వైష్ణవి ప్రసన్న కృష్ణ, వ్యవసాయ శాఖ మార్కెట్ డైరెక్టర్ బోజడ్ల, సత్యనారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేవత శంకర్ నాయక్, మాజీ



కౌన్సిలర్ సింగం అంజయ్య, నాళం సతీష్ , బూర్ల లక్ష్మీనారాయణ, తూములూరి నరసింహారావు, బొమ్మ ఉదయ్, అరవేపల్లి శివ, లక్కీ ఉపేందర్, దానల వెంకటరమణ, , రమేష్ గౌడ్, బొమ్మ శీను, బాలినే శీను,, గెల కృష్ణవేణి, లింగం పల్లి సైదులు దేవత దివ్య, ముద్దు కృష్ణ, శ్రీను, తురక వీరభద్రమ్ పిడుగు మల్లికార్జున్‌పిడుగు ఉపేందర్, కురుమ లింగస్వామి, మహంకాళి మహేష్,గెల్ల కృష్ణవేణి, చట్టు మంగ, కాణిపాక విగ్నేష్ కమిటీ మహంకాళి మల్లికార్జున, కేశినేని రవి గంగారపు శీను,రెడ్డి, బుజ్జి, శ్రీరాములు రామారావు, తదురులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న రూ. 219 కోట్ల ట్రైకార్ రుణాల కోసం..

# ఏప్రిల్ 7న ఛలో గిరిజన సంక్షేమ భవన్

- **గిరిజన సంఘాల జేఏసీ పిలుపు.**

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

ట్రైకార్ లో 2019-21 సంవత్సరాల్లో శాంక్షన్ అయి చెక్కులు సిద్ధంచేసి బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు పడని లబ్ధిదారులు ఏప్రిల్ 7 న హైదరాబాదులోని గిరిజన సంక్షేమ భవన్ ముందు జరిగే నిరసన కార్యక్రమానికి లబ్ధిదారులు తరలిరావాలని గిరిజన సంఘాల జేఏసీ విజ్ఞప్తి చేసింది. శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం ధర్మ నాయక్, ఆర్ శ్రీరాం నాయక్,తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ నాయక్ లు విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పేరుతో నూతన పథకాన్ని రాష్ట్రప్రభుత్వం హడావిడిగా ప్రారంభించడం వలన ట్రై కార్ సంస్థ పూర్తిగా నిర్వీర్యమవుతుందనే అనుమానాలు కలుగుతున్నా యన్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం ట్రైకార్ సంస్థ ద్వారా 2019-2021 సంవత్సరాల్లో గిరిజన యువతి యువకుల నుండి వేలాది దరఖాస్తులను స్వీకరించి అందులోనుండి 30 వేల మందికి



రుణాలను మంజూరు చేస్తూ లబ్ధిదారులుగా గుర్తించిందన్నారు. వీరి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడానికి 219 కోట్ల రూపాయల చెక్కులను రెడీ చేసి క్లియరెన్స్ కోసం ఆర్థిక శాఖకు పంపిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇస్తామని హామీ ఇవ్వడంతో లబ్ధిదారులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారని అన్నారు.30 వేల మంది గిరిజన యువతీ యువకులకు రుణాలను మంజూరు చేసి లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు వేయకుండా రద్దు చేయాలనే కుట్రలు చేస్తోందని ఆరోపించాయి. ప్రభుత్వం లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయకుండానే హడావిడిగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టడం లబ్ధిదారుల్లో తీవ్ర ఆందోళన కలుగుతోందని అన్నారు.వీరందరూ రాజీవ్ యువ వికాసం పథకంలో రుణాల కొరకు కొత్తగా ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి వెళితే ఇప్పటికే రుణాలు తీసుకున్నట్టు చూపిస్తూ ఆన్ లైన్ దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయని ఆరోపించారు.దీనితో వేలాది మంది గిరిజన యువత రాజీవ్ యువ వికాసం పథకంలో రుణాలు పొందకుండా అనర్హులుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల మంది యువతకు రుణాలు ఇవ్వడమే లక్ష్యంగా రాజీవ్ యువ వికాసం పేరుతో నూతన పతకాన్ని ప్రారంభించింది. గత 50 సంవత్సరాలుగా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని ట్రైకార్ సమస్త ద్వారా గిరిజన యువతి యువకులకు రుణాలు మంజూరు చేస్తున్నారని అటువంటి ట్రైకార్ సంస్థను నిర్వీర్యం చేయడానికే రాజీవ్ యువ వికాసం పథకంలో విలీనం చేసిందని ఆరోపించారు. ట్రై కార్ సంస్థలో యూనిట్ కాస్ట్ 50 వెలనుండి 10 లక్షల వరకు రుణం పొందే అవకాశం ఉండగా రాజీవ్ యువ వికాసం లో నాలుగు లక్షల వరకే రుణ సౌకర్యాలు కల్పించడం అన్యాయమన్నారు. కేవలం ఎన్నికల్లో లబ్ధి కొరకే దరఖాస్తుల గడువును కూడా తక్కువ సమయం ఇచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం ట్రై కార్ సంస్థలో పెండింగ్ లో ఉన్న 219 కోట్ల రుణాలను తక్షణం విడుదల చేసి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయకపోతే ఏప్రిల్ 7 వ తేదీన చలో గిరిజన సంక్షేమ భవన్ ముందు శాంతియుతంగా నిరసన చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ట్రైకార్ లబ్ధిదారులు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.

# బీసీ ఆధ్వర్యంలో భారీ అభినందన సభ

- 42 శాతం బీసీ రిజర్వేషన్ ఆమోదం అభినందనీయం
- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు బీసీ మండల పట్టణ నియోజకవర్గస్థాయి నాయకులతో సమావేశం ఏర్పాటు చేసిన ఓబిసి జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం గారు ఈ సందర్భంగా పుచ్చకాయల వీరభద్రం గారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీల పట్ల బీసీ నాయకుల పట్ల ఈ ప్రభుత్వం ఎంత ప్రాధాన్యతస్తుందో మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ఆమోదింపజేసి పార్లమెంట్లో కూడా ఆమోదింప చేయాలని ఇక్కడ ఆమోదించిన పత్రాన్ని పార్లమెంటుకు పంపిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి గారికి, డిప్యూటీ సీఎం శ్రీ భట్టి విక్రమార్క మల్లు గారికి, మరియు వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారికి, రెవెన్యూ శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి మరియు రాష్ట్ర మంత్రి మండలికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుకుంటూ ఈ సందర్భంగా బీసీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న ప్రాధాన్యత ఇది మరవలేనిది ఇది చరిత్రలో నిలిచిపోయే విషయం ఈరోజు బీసీలు తలెత్తుకు తిరిగేలాగా 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీరు బీసీ నాయకులుగా మేము హర్షిస్తున్నాం రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుకుంటూ జిల్లాలోని ఓ బి సి కాంగ్రెస్ ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేయుటకు ఈరోజు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జిల్లా పట్టణ మండల బ్లాక్ ఓ బి సి కాంగ్రెస్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి సభ గురించి సన్నాహక సమావేశాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారు, టిపిసిసి ఉపాధ్యక్షులు నూతి సత్యనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు లు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న కొద్ది రోజులలో మన జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ బీసీ ల సభను జయప్రదం చేయాలని అందుకు సమిష్టిగా భారీ జనసమీకరణ చేయాలని బ్లాక్, మండల, పట్టణ మరియు మండల ఓబీసీ సెల్ అద్యక్షులకు దిశా నిర్దేశం చేసినారు.దేశంలో ఎక్కడ లేని విధంగా మన రాష్ట్రంలో కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ను అమలు చేయాలని అసెంబ్లీ లో తీర్మానించినించటం అభినంద నీయమని అన్నారు.

# ఓబీసీల దీక్షకు సంఘీభావం తెలిసిన ఎంపీలు వద్దిరాజు, సురేష్ రెడ్డి






**ఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్**

దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న ఓబీసీలకు అన్ని రంగాలలో తీవ్ర అన్యాయం జరుగుతుండడం తీవ్ర విచారకరమని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్.సురేష్ రెడ్డి,డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్రలు అన్నారు. చట్టసభలలో ఓబీసీలకు రిజర్వేషన్స్ కల్పిస్తూ, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలంటూ హిందూ బీసీ మహాసభ జాతీయ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్,రాష్ట్ర శాఖ అధ్యక్షులు పర్వతం సతీష్,ఓబీసీ స్టూడెంట్స్ జేఏసీ ఛైర్మన్ జక్కని సంజయ్ తదితరులు ఆమరణ దీక్ష చేపట్టారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రాంగణంలో ఈనెల ఒకటవ తేదీ నుంచి కొనసాగుతున్న ఈ దీక్షా శిబిరాన్ని ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్రలు శుక్రవారం మధ్యాహ్నం సందర్శించి తమ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఓబీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్స్ కల్పించాలని కోరుతూ రాష్ట్ర ఏర్పాటు జరిగిన తొలినాళ్లలోనే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అసెంబ్లీలో తీర్మానించి కేంద్రానికి నివేదించడాన్ని గుర్తు చేశారు. మహిళలతో పాటుగా బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్స్ అమలు చేయాల్సిందేనని వారు స్పష్టం చేశారు.అయితే, దీనికి ముందు దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతో పాటు కులగణన కూడా చేపట్టాల్సి ఉంటుందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 80ఏండ్లు సమీపిస్తున్నా కూడా ఓబీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేకపోవడం శోచనీయ మన్నారు.రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ సందర్భంలో ఖాళీగా ఉన్న ఆరింటిలో నాలుగు పదవులను బీసీలకే ఇవ్వాలని ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్రలు కాంగ్రెస్ అధిష్టానాన్ని డిమాండ్ చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం రిజర్వేషన్స్ అమలునకు కేంద్రంపై కాంగ్రెస్ చిత్తశుద్ధితో పోరాడితే తమ పార్టీ బీఆర్ఎస్ రాజ్యసభలో సంపూర్ణ మద్దతు నిస్తుందని ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్రలు హామీనిచ్చారు.ఈ దీక్షలో విప్లవ సామాజికవేత్త భండారి గంగాధర్, అంబేద్కర్ అజాదీ సంఘం అధ్యక్షుడు కొంగర నరహరి, సామాజిక విప్లవనేత గడ్డం మోహన్ రెడ్డి,రజక రిజర్వేషన్స్ పోరాట సమితి అధ్యక్షుడు కాపర్తి కుమార్ గార్గే, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కమిటీ, ఓబీసీ ఆజాదీకి పలువురు నాయకులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు స్టేను స్వాగతిస్తున్నాం

- హెచ్‌సీయు భూములను కార్పొరేట్ శక్తులకు అప్పగించొద్దు
- ఇది హెచ్.సీ.యూ. విద్యార్థుల విజయం

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం వేలం వేసి కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టాలనే ప్రయత్నంలో భాగంగా బుల్డోజర్లతో అక్కడి చెట్లను తొలగించి, భూమిని చదును చేసి, జంతువులకు తీవ్ర ఇబ్బంది కల్గించే చర్యలకు పాల్పడుతున్నది. దీన్ని వ్యతిరేకించిన విద్యార్థులపై లాఠీఛార్జీ, అరెస్టులు, అక్రమ కేసులు పెట్టి, జైలుకు పంపింది. ఈ నేపథ్యంలో ఇట్టి భూమిలో చెట్ల తొలగింపు, చదును చేయడం వెంటనే నిలిపివేయాలని సుప్రీంకోర్టు స్టే విధించడాన్ని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కమిటీ స్వాగతిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ విజయం హెచ్.సీ.యూ. విద్యార్థుల విజయమని అన్నారు. హెచ్ సి యు భూముల మీద రాష్ట్ర ప్రభుత్వం ఒక కమిటీ చేసిందని, సుప్రీంకోర్టు స్టే ఇచ్చిన నేపథ్యంలో బేషారత్ గా దానిని రద్దు చేసి హెచ్ సి యు కు భూములు వదిలేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ చేసి అమ్మడం ఆలోచన విరమించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయం పైన రాజకీయ పార్టీలు, విద్యార్థులు జోక్యం చేసుకున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు స్టే ఇవ్వటం రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి భేషజాలు పోకుండా హెచ్ సి యు భూములను వారికే ఇవ్వాలని కోరారు. ఈ స్టేను దృష్టిలో పెట్టుకుని ఈ భూములను వేలం వేసే ప్రక్రియను ఉపసంహరించుకోవాలని, విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది. ఇలాంటి చర్యలకు పూనుకుంటే భవిష్యత్‌లో రాష్ట్ర ప్రభుత్వంపై విద్యార్థులు, మేధావులు, ప్రజా సంఘాలు, ప్రజలు తీవ్రమైన ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తారని తన ప్రకటనలో హెచ్చరించారు.



**పాలస్తీనాకు మద్ధతుగా మధురై సదస్సులో పాల్గొన్న ఖమ్మం జిల్లా ప్రతినిధులు**

పాలస్తీనాకు మద్ధతుగా మధురైలో సిపిఎం అఖిల భారత కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంఫీుభావ సదస్సులో సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు నేతృత్వంలోని ప్రతినిధి బృందం పాల్గొని పాలస్తీనాకు సంఫీుభావం తెలిపారు. పాల్గొన్నవారిలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఎస్.ఎఫ్.ఐ. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి నాగరాజులు పాల్గొన్నారు.

# పూలే, అంబేద్కర్ స్ఫూర్తితో కులవివక్షపై పోరాడుదాం

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

నేటి ఆధునిక యుగంలో కూడా గ్రామ సీమల్లో కులవివక్ష అంటరానితనం ప్రత్యక్షంగా, పట్టణాల్లో పరోక్షంగా కొనసాగుతుందని దీనిని సహించబోమని ఏప్రిల్ నెలలో జరుగు ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని కేవీపీఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్ పిలుపునిచ్చారు. స్థానిక ఎన్నెస్పీ క్యాంప్‌లోనీ సంఘం కార్యాలయంలో నిర్వహించిన కేవీపీఎస్ టూ టౌన్ కమిటీ సమావేశంలో కేవీపీఎస్ టౌన్ అధ్యక్షులు నకరికంటి చిరంజీవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మనోహర్ మాట్లాడుతూ నేటికి దళితులకు గుడి ప్రవేశం లేని గ్రామాలు, బతుకమ్మ ఆడనీయని గ్రామాలు, క్షవరం చేయకపోవడం, దసరా పండుగ సందర్భంగా జమ్మి ఆకు తెంపారని దాడి, హొటళ్ళలో రెండు గ్లాసుల పద్ధతి, పాఠశాలల్లో దళితులు మధ్యాహ్న భోజనం వంట చేస్తే విద్యార్థులు తినకపోవడం రచ్చబండ మీద కూర్చోనియ్యకపోవడం వంటి కులవివక్ష రూపాలు కొనసాగున్నాయని చెప్పారు పట్టణాల్లో దళితులకు ఇల్లు అద్దెకు ఇవ్వడం లేదన్నారు ఇంకా అనేక రూపాల్లో కుల వివక్ష అంటరానితనం కొనసాగుతుందన్నారు వీటన్నిటిని పారద్రోలటానికి ఉన్న చట్టాలు జీవోలు రాజ్యాంగబద్ధమైన హక్కులను పాలకవర్గాలు అమలు చేయడం లేదన్నారు ఈ వివక్ష రూపాలపై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలు నిర్మించాలన్నారు ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా కేవీపీఎస్ ప్రకటించి పూలే అంబేద్కర్ జన జాతరలు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు కుల వివక్ష అంటరానితనం ఎక్కడ కొనసాగితే అక్కడ ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటం నిర్మించాలన్నారు కులవివక్ష అంటరానితనాన్ని సమూలంగా నిర్మూలనకు కేవీపీఎస్ సన్నద్ధం అవుతుందన్నారు కులవివక్ష అంటరానితనం కుల దురహంకారహత్యలు సాంఘిక బహిష్కరణలు జోగిని వ్యవస్థ ఇలాంటి వాటిని పారద్రోలటానికి ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు, రాజ్యాంగ హక్కులు, చట్టాలు అమలుకోసం ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ టూ టౌన్ కార్యదర్శి బొట్ల సాగర్ నాయకులు చెరుకుపల్లి వీరభద్రం ,జగ్రిపోతుల కిరణ్ ,గుమ్మడి నర్సయ్య, సత్యం, భిక్షం తదితరులు పాల్గొన్నారు.



# ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల భద్రతకు భరోసా..



## గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు రెవెన్యూ వ్యవస్థ పునర్నిర్మాణం

**జగిత్యాల బ్యూరో, కెరటం న్యూస్**

ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఉద్యోగ భద్రతకు సమీప భవిష్యత్తులోనే ఓ భరోస దొరుకుతుందని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి అన్నారు. ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఈ అంశంపై త్వరలోనే ప్రభుత్వ పెద్దలు ఒక నిర్ణయం తీసుకుంటారన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన సభ శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగింది. ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జేఏసీ చైర్మెన్ వి.లచ్చిరెడ్డి మాట్లాడుతూ ఆప్షన్ల ద్వారా రెవెన్యూ శాఖలోకి వస్తున్న జీపీవో (గ్రామ పరిపాలన అధికారి)లు సర్వీసుపరమైన అభద్రతకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం జీపీవో పోస్ట్ కొత్తగా క్రియేట్ చెసిందని, అన్ని ప్రభుత్వ ఉద్యోగులకు వచ్చినట్లుగానే పదోన్నతులు వస్తాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు రెవెన్యూ వ్యవస్థ పునర్నిర్మాణ మైతుందన్నారు. ఆప్షన్ల ద్వారా నియామకం అవుతున్న జీపీవోలందరికీ కామన్ సర్వీస్ ఉంటుందన్నారు. అలాగే ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి వచ్చిట్లుగానే ప్రతి జీపీవోకు పదోన్నతులు వస్తాయన్నారు. ప్రజా ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన



- ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం సానుకూలం
- ఆప్షన్లతో వస్తున్న జీపీవోలు సర్వీసు పరమైన అభద్రతకు గురికావద్దు
- రైతులకు మెరుగైన సేవలు, ఉద్యోగులకు పెద్ద ఎత్తున పదోన్నతులు
- సీఎం రేవంత్ రెడ్డికి, రెవెన్యూ శాఖ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు
- ఉమ్మడి కరీంనగర్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి



భూ భారతి చట్టంతో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు. రాష్ట్రంలో రైతులకు మెరుగైన సేవలు అందడంతో పాటు, రెవెన్యూ ఉద్యోగులకు పెద్ద ఎత్తున పదోన్నతులు వస్తున్నాయన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒకరు చొప్పున గ్రామ పరిపాలన అధికారులను నియామకం చేయడం వలన రైతులకు రెవెన్యూ సేవలు చెరువ కావడంతో పాటు రెవెన్యూ శాఖ ఉద్యోగులకు పెద్ద ఎత్తున పదోన్నతులు లభిస్తున్నాయన్నారు. దీంతో క్రమంగా రెవెన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు. అయితే భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు రెవెన్యూ ఉద్యోగులు పునరంకితం కావాలన్నారు. భూ భారతి చట్టంతో రెవెన్యూ శాఖ బలోపేతం కావడంతో పాటు రైతులకు గ్రామ స్థాయిలోనే భూ సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. గ్రామ స్థాయిలోనే రెవెన్యూ సేవలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం 10,954 మంది గ్రామ పాలన అధికారులను వ్యక్తిగత ఆప్షన్ల ద్వారా నియామకం చేస్తుందన్నారు. రెవెన్యూ ఉద్యోగుల ఆకాంక్షకు ప్రభుత్వ సహకారం తోడవడంతో రెవెన్యూ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను సాదించుకున్నామన్నారు. అయితే రాష్ట్రంలో లబ్ధిదారులకు సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందించేందుకు రెవెన్యూ ఉద్యోగులు అత్యంత బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. ప్రభుత్వ సహకారంతో దేశ చరిత్రలోనే తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సాదించామన్నారు. అలాగే గతంలో ధరణిలో తహశీల్దార్లకు, ఆర్డీఓలకు, అడిషనల్ కలెక్టర్లకు అధికారాలు లేని కారణంగా రైతుల సమస్యలు సత్వరం పరిష్కరించే పరిస్థితి లేదన్నారు. కానీ త్వరలోనే అమల్లోకి రాబోతున్న భూ భారతి చట్టంలో తహశీల్దార్లకు ఆర్డీఓలకు, అడిషనల్ కలెక్టర్లకు అధికారాల వికేంద్రీకరణ జరిగిందన్నారు.

భూ భారతి చట్టం ద్వారా రాష్ట్ర రాజధానిలోని సీసీఎల్ఏ నుండి గ్రామ పరిపాలన అధికారి వరకు అధికారాల వికేంద్రీకరణ జరగడంతో భూ సమస్యలు సత్వరం పరిష్కారం అవుతాయన్నారు. జీపీవోల వలన రైతులకు గ్రామ స్థాయిలో సేవలు అందడంతో పాటు సత్వర సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అర్హుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందన్నారు. ప్రజా పాలనలో ప్రభుత్వం ఒకవైపు రెవెన్యూ వ్యవస్థ బలోపేతం చేస్తూనే... మరోవైపు రైతులకు, ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలను క్షేత్రస్థాయిలోనే అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్లులకు త్వరలోనే మోక్షం లభిస్తుందని ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి. లచ్చిరెడ్డి తెలిపారు. ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం ఉదయం ప్రజాభవన్ లో తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను డిప్యూటీ సీఎం కు వివరించడం జరిగిందన్నారు. ఇందులో ప్రధానంగా ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ తో పాటు రాష్ట్ర స్థాయిలో మా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ అనివార్యత ను వివరించడం జరిగిందని తెలిపారు.

జేఏసీ వినతిపై డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క గారు, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారితో పాటు, రాష్ట్ర మంత్రివర్గం, రెవెన్యూ శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ గారు మరియు ప్రభుత్వ పెద్దల, ఇతర ఉన్నతాధికారులందరి సహకారంతో అనతి కాలంలోనే



అనేక చారిత్రిక విజయాలను తెలంగాణ ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో సొంతం చేసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు కొండంత అండగా నిలిచిన ప్రభుత్వానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్న అన్నారు.

ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం ఉందన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని అన్ని శాఖల ఉద్యోగులకు అండగా నిలుస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వ సహకారంతో అనేక విజయాలు సాధించి రెట్టించిన ఉత్సాహంతో ప్రభుత్వ ఉద్యోగులు ప్రజా సంక్షేమానికి పునరంకితం కావాలని ఆయన ఆకాంక్షించారు. వీటితో పాటు రెవెన్యూ ఉద్యోగులుగా మనం ఎదుర్కొంటున్న ఇబ్బందులు, మనం కోరుకుంటున్న సంక్షేమం, ఇతర శాఖాపరమైన పదోన్నతులు, బదిలీలు మరియు సీనియారిటీ అంశాల గురించి మనమంతా ఒక చోట కలిసి చర్చించుకోవాల్సిన సందర్భం ఆసన్నమైందన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాలను యూనిట్‌గా తీసుకొని మనందరం ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. సమీప భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించుకుంటామని జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి దీమా వ్యక్తం చేశారు.

**క్షేత్రస్థాయికి రెవెన్యూ సేవలు...**

గతంలో తెలంగాణ ప్రాంతంలో రెవెన్యూ వ్యవస్థ గ్రామ సచివాలయ కేంద్రంగా ఉండేదని, భూ రికార్డులు కూడా గ్రామ పంచాయతీ కార్యాలయంలోనే ఉండేవన్నారు. రైతులకు ఏ భూ సమస్య వచ్చినా గ్రామ స్థాయిలోనే పరిష్కారం అయ్యేదని, కానీ ఎన్టీఆర్ ప్రభుత్వంలో రెవెన్యూ పరిపాలన సంస్కరణలతో పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేసి రెవెన్యూ వ్యవస్థను మండల కేంద్రాలకు మార్చారన్నారు. తదనంతరం రాజశేఖర్ రెడ్డి మళ్లీ గ్రామ



రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించారన్నారు. అయితే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన భూ సంస్కరణలతో ఏకంగా భూ సమస్యల పరిష్కార వేదిక జిల్లా కేంద్రానికి చేరడంతో రైతుల ఇబ్బందులు వర్ణనాతీతం అన్నారు. అయితే తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో మళ్లీ గ్రామీణ స్థాయి రెవెన్యూ వ్యవస్థ క్రమంగా బలోపేతం అవుతుందని లచ్చిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## తక్కువ సమయంలోనే ఎక్కువ విజయాలు...

**- డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రామకృష్ణ**

తక్కువ సమయంలోనే ఎక్కువ విజయాలు సాదించామని డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రామకృష్ణ అన్నారు. స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టుల సంఖ్యను పెంచడం, గ్రామ స్థాయిలో రెవెన్యూ సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు గ్రామానికో అధికారి చొప్పున 10,954 జీపీవో పోస్టుల ఏర్పాటు మనకు అతిపెద్ద విజయాలని ఆయన అభివర్ణించారు. అలాగే వేరువేరు జిల్లాలకు బదిలీ అయిన ఉద్యోగులను తిరిగి సొంత జిల్లాలకు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. సుమారు 10 ఏళ్ల తర్వాత 330 మందిని అధికారికంగా అవుట్‌సోర్సింగ్ టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లుగా గుర్తించడం జరిగిందన్నారు.

## గతంలో రెవెన్యూ వ్యవస్థ చిన్నాభిన్నం

**-టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు బాణాల రాంరెడ్డి**

గతంలో రెవెన్యూ వ్యవస్థ చిన్నాభిన్నం అయ్యిందన్నారు. అలాగే జీఓ నం.317 రాష్ట్రంలో ఉద్యోగులుగా ఉన్న భార్యాభర్తలకు సైతం చెట్టుకొక్కరికి పుట్టకొక్కరికి పోస్టింగ్ లు ఇచ్చారన్నారు. వీఆర్వో, వీఆర్ఏ జీవితాలను చిన్నాభిన్నం చేశారన్నారు. జేఏసీ ఉద్యమ ఫలితంగా ఉద్యోగుల ఆంక్షలను, 317 జీవోలోని నిబంధనలను ప్రభుత్వం సడలించిందన్నారు. ముఖ్యంగా స్పౌజ్, మెడికల్, తదితర కోణాలలో ప్రభుత్వం ఉద్యోగుల బదిలీలకు అవకాశం కల్పించిందన్నారు. 61 సంవత్సరాలు పై బడిన వీఆర్ఏలను సర్దుబాటు చేసి ఆ కుటుంబాలకు న్యాయం చేసేలా, అలాగే కారుణ్య నియామకాలను చేపట్టేలా ప్రభుత్వంపై వత్తిడి తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నాము.

ఈ ఆత్మీయ సమ్మేళనంలో డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, కోశాధికారి వెంకట్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు చల్ల శ్రీనివాస్, టీజీటీఏ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, టీజీటీఏ మహిళా విభాగం అధ్యక్షురాలు పి. రాధ, సీసీఎల్ఏ అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణ చైతన్య, రాంబాబు, కోశాధికారి మల్లేశం, టీజీఆర్ఎస్ఏ మహిళా విభాగం అధ్యక్షులు సుజాత చౌహాన్, టీజీటీఏ ఉపాధ్యక్షులు పాల్ సింగ్, పూర్వపు వీఆర్వోల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేందర్ రావు, కరీంనగర్ అడిషనల్ కలెక్టర్ లక్ష్మికిరణ్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్, ఉమ్మడి కరీంనగర్ నగర్ జిల్లా టీజీటీఏ అధ్యక్ష, కార్యదర్శులు, టీజీఆర్ఎస్ఏ అధ్యక్షులు రాముడు, ఆనంద్, మురళి, తహసీల్దార్లు నరేందర్ గౌడ్, రాజేశ్వరి, సుజాత, పుష్పలత, సరిత, డిప్యూటీ తహసీల్దార్ కిషన్, టీజీఆర్ఎస్ఏ నాయకులు సీహెచ్ భూమయ్య, అసోసియేట్ ప్రెసిడెంట్ కే. విష్ణు, నాయకులు నరేందర్, కిరణ్ కుమార్ రాకేష్, పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని రెవెన్యూ ఉద్యోగులు అధిక సంఖ్యలో ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.







# ఆశ్రమ పాఠశాల గాలికి..

- మెనూ ఉండదు, టీచర్లు ఉండరు
- బాత్ రూంకు వెళ్లాలంటే గోడ దూకాల్సిందే..
- పట్టించుకోని హెచ్ఎం, పాఠశాల సిబ్బంది
- పాఠశాలలో మూలుగుతున్న సమస్యలు.. పట్టని సిబ్బంది
- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రామ్ చరణ్, సాయి



**శామ్, ఏప్రిల్04(కెరటం ప్రతినిధి)**

ఆ పాఠశాలలో ఒకటి దాటితే టీచర్లే కాదు కనీసం వాచ్‌మెన్ కూడా అందుబాటులో ఉండరు. పిల్లలకు సరైన మెను ప్రకారం ఆహారం అందించే నాథుడే లేరు.. ఇక్కడ విద్యార్థులు బాత్ రూంకు వెళ్లాలంటే గోడ దూకాల్సిన దుస్థితి దాపురించిందని ఎస్ఎఫ్ఐ నేతలు వాపోతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థానిక అశ్వరావుపేట మండలం సున్నంబట్టి ఆశ్రమ పాఠశాల ప్రాంతంలో ఉన్నటువంటి పివి ప్రాజెక్ట్ ఆశ్రమ పాఠశాలను ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ రామ్ చరణ్, బొదెబోయిన సాయి శుక్రవారం సందర్శించారు. దీనిలో భాగంగా ఆశ్రమ పాఠశాలలో మూలుగుతున్న సమస్యలను వెలికి తీశారు.

ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు రామ్ చరణ్, సాయి మాట్లాడుతూ.. స్థానిక హెచ్ఎం, టీచర్లు, వర్కర్లు, వాచ్మెన్ ఎవరూ లేకుండా విద్యార్థులను పట్టించుకోకుండా భోజనం మెనూ ప్రకారం లేకుండా నామమాత్రం పెట్టి ఆడుకోమని ఆశ్రమ పాఠశాలను మధ్యాహ్నం ఒకటి దాటితే గాలికి వదిలేస్తున్నారు అన్నారు. పిల్లలకు అందిస్తున్న ఆహారం కూడా మెనూ ప్రకారం అందించడం లేదన్నారు. విద్యార్థులకు వాష్ రూమ్స్ కూడా వాడటానికి అనుగుణంగా లేవన్నారు. టాయిలెట్ వాష్ రూమ్ లకు వెళ్లాలంటే డబ్బా పట్టుకొని పిల్లలు వెనక నుండి ఆశ్రమ పాఠశాల గోడ దూకి వెళ్తున్నారన్నారు. అడగడానికి సదరు ప్రధానోపాధ్యాయులు, వార్డెన్, ఉపాధ్యాయ సిబ్బంది, వర్కర్లు, కనీసం వాచ్మెన్ కూడా మధ్యాహ్నం 1 దాటితే అందుబాటులో ఉండడం లేదన్నారు. ఏ ఉపాధ్యాయులు కూడా కోటర్స్‌లో ఉండడం లేదన్నారు.

విద్యార్థులను మధ్యాహ్నం సమయంలో మండుటెండలో గ్రౌండ్ లోను, ఆశ్రమ పాఠశాల ప్రాంగణంలో పిల్లలు ఇష్టానుసారంగా బయట తిరుగుతూ గొడవలు పడుతున్నారన్నారు. కనీసం వాచ్మెన్ కూడా కాపలాకి ఉండకపోవడం చాలా దుర్మార్గం అన్నారు. కావున ప్రధానోపాధ్యాయులు, సదరు నిర్వహణ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వర్గ్ వాటికలో ఎస్వీ ధార్మిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం

**శామ్, ఏప్రిల్04(కెరటం ప్రతినిధి)**

పర్యావరణహిత అంత్యక్రియలకు సికింద్రాబాద్ తిరుమలగిరిలోని ఆర్టీసీ కాలనీ వద్ద ఉన్న స్వర్గ్ వాటిక ఎంతో ప్రసిద్ధి చెందినది. ఈ స్వర్గ్ వాటికలో పలు విభాగాలను ఈరోజు నూతనంగా ప్రారంభించారు. జాతీయ కోవిడ్ యోధుడు పద్మశ్రీ జితేందర్ సింగ్ షంటి ఎస్వీ ధార్మిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్ శ్రీ గణేష్ రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్లు, కొత్త ఎల్‌పీజీ ఆధారిత దహన ఘాట్‌ను, కంటోన్మెంట్ బోర్డ్ సీఈవో మధుకర్ నాయక్ గో క్యాస్ట్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎన్ శ్రీ గణేష్ మాట్లాడుతూ ఇది శ్మశాన వాటిక మాత్రమే కాదని, ఇది ఒక ప్రశాంతమైన, పర్యావరణహిత ప్రదేశం అన్నారు. ఎంతో మంది దీనిని ఒక హరిత పార్క్‌గా పొరబడుతున్నారని చెప్పారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఒక హరిత శ్మశాన వాటిక ఉండటం గొప్ప విషయం అన్నారు. పేదలకు అత్యవసర వైద్యం అందించేందుకు ట్రస్ట్ ఏర్పాటు చేసిన వైద్య కేంద్రానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రైవేట్ హాస్పిటల్స్ లో చికిత్స అధిక ఖర్చుతో కూడుకున్నదిగా మారిన ప్రస్తుత రోజుల్లో ఈ వైద్య కేంద్రం చాలా మంది పేదలకు తక్షణ ఉపశమనం కలిగించగలదన్నారు. స్వర్గ్ వాటిక నగరంలో ఒక మోడల్ గా నిలిచిందన్నారు. శ్మశానాలు మరింత గౌరవప్రదమైన, ప్రశాంత ప్రదేశాలుగా మారుస్తూ.. ఒక కొత్త ప్రమాణాన్ని నెలకొల్పిందన్నారు. సురేందర్ పాల్ సింగ్ కొందరు సహృదయులతో కలిసి ఈ ఆదర్శప్రాయమైన శ్మశానాన్ని సృష్టించేందుకు



తీసుకున్న కృషి అభినందనీయం అన్నారు. ప్రభుత్వ తరఫున ట్రస్ట్‌కు అన్ని విధాలా సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పద్మశ్రీ జితేందర్ సింగ్ షంటీ మాట్లాడుతూ డబ్బే జీవితం కాదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. మనం ఈ ప్రపంచంలోకి ఖాళీ చేతులతో వచ్చామని, అలాగే వెళ్ళిపోతామని తెలిపారు. మన సంపద మన తుది ప్రయాణంలో మనతో పాటు రాదన్నారు. మన జీవిత అర్థం మనం చేసే పనులు, మనం స్పర్శించే జీవితాలలో ఉంటుందన్నారు. మహమ్మారి మనిషిలోని మంచీ, చెడూ రెండూ కనబడేలా చేసిందన్నారు. కొంతమంది అవసరంలో ఉన్న వారికి సహాయం చేసేందుకు ముందుకు రాగా, మరికొందరు వైద్య రంగంలో ఈ సంక్షోభాన్ని లాభదాయకంగా మార్చుకున్నారని పేర్కొన్నారు. అధిక ఫీజులు వసూలు చేయడమే కాకుండా, బిల్లులు చెల్లించకపోతే మృతదేహాలను ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారన్నారు. ఈ అమానవీయ ప్రవర్తన ఎంతో బాధ కలిగించిందని తెలిపారు. జాతీయ మానవ హక్కుల కమిషన్ ప్రధాన సభ్యుడిగా నేను చేపట్టిన మొదటి ముఖ్యమైన చర్యలలో ఒకటి.. హాస్పిటల్స్ లో మరణించిన రోగుల మృతదేహా లను రెండు గంటల్లోపు బంధువులకు అప్పగించడం అన్నారు. బిల్లుల పెండింగ్ ఉన్నా సరే, హాస్పిటల్స్ ఈ నియమాన్ని పాటించకపోతే, వాటిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరుగుతుందన్నారు. మరో ముఖ్యమైన చర్య పేదల అంత్యక్రియ ఖర్చులను ప్రభుత్వం భరించేలా చేయడం అన్నారు. సురేందర్ పాల్ సింగ్ ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారన్నారు. వ్యక్తిగత ప్రయోజనాన్ని ఆశించకుండా, నిరంతరం సేవ చేసే ఆయన త్యాగం మనందరికి స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు. నిజమైన సంపద.. ప్రేమ, దయ, సేవలో ఉందని ఆయన నిరూపించారని తెలిపారు. ఈ సందర్భంగా స్వర్గ్ వాటిక వ్యవస్థాపక ట్రస్టీ, అధ్యక్షుడు సురేందర్ పాల్ సింగ్ మాట్లాడుతూ స్వర్గ్ వాటికా 12 ఏళ్ల క్రితం స్థాపించబడిందన్నారు. అప్పటి నుంచి మెరుగుపరుస్తూ, విస్తరించుకుంటూ వచ్చామన్నారు. ఇది తెలంగాణ ప్రభుత్వంతో పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్య ప్రాజెక్టుగా ప్రారంభించబడిందని చెప్పారు. ఈ స్వర్గ్ వాటికా ఏర్పాటు కోసం ప్రభుత్వం మూడెకరాలు కేటాయించిందన్నారు. ఈ కార్యక్రమంలో, వ్యవస్థాపక ట్రస్టీ దయానంద్ గౌరి తదితరులు పాల్గొన్నారు.




# అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీలు వితరణ

- టీం సంభవ ఫౌండేషన్ హైదరాబాద్ సహకారంతో అందజేత

**శామ్, ఏప్రిల్04(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని గట్టుమల్ల పంచాయతీలో గల గంగమ్మ కాలనీ అంగన్వాడి కేంద్రమునకు టీం సంభవ ఫౌండేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నదీమ్, యాసిన్ వారి ఆర్థిక సహకారంతో రంజాన్ పండగను సందర్భంగా 30 కూర్చిలను అందజేశారు. ఈ కుర్చీలను ప్రాజెక్టు సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న చేతులమీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్లో పిల్లలకు గర్భిణీలకు బాలింతలకు పౌష్టిక ఆహారం అందించే విధంగా అంగన్వాడీ కేంద్రాలు అభివృద్ధి చెందుతున్నాయి అన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు కుర్చీలను వితరణ అందించిన టీం సంభవ ఫౌండేషన్ హైదరాబాద్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వాలంటీర్ సెక్టార్ సూపర్వైజర్ శారద, అంగన్వాడీ టీచర్ జ్యోతి, ఏఎల్ఎంఎస్సి కమిటీ సభ్యులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# ఆటో డ్రైవర్ల పొట్టకొట్టొద్దు...

- కొత్తగూడెంలో ఉబర్, ఓలా, రాపిడోలను తక్షణమే నిషేధించాలి
- ఈ నెల 8న ఆటోలతో భారీ నిరసన ర్యాలీ
- ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రకటన

**శామ్, ఏప్రిల్04(కెరటం ప్రతినిధి)**

ఆటో డ్రైవర్ల జీవనంపై పెను ప్రమాదం సృష్టిస్తున్న ప్రైవేటు టాక్సీ సంస్థలైన ఉబర్, ఓలా, రాపిడోలను తక్షణమే కొత్తగూడెంలో నిషేధించాలంటూ కొత్తగూడెంలోని ఆటో వర్కర్స్ యూనియన్ అన్ని అడ్డాల అధ్యక్షులు సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య, కార్యదర్శి బత్తుల సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి కృష్ణ హాజరయ్యారు. రాపిడ్ లాంటి ప్రైవేట్ సంస్థలను రద్దు చేయాలని డిమాండ్ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలంటే వందలాదిమంది ఆటో సోదరులతో కొత్తగూడెం పట్టణంలో భారీ ర్యాలీ తీయాల్సిన అవసరం ఉంది అని అధ్యక్షుల సమక్షంలో రాష్ట్ర అధ్యక్షులు తెలియపరిచారు. ఈ భారీ ర్యాలీ 8వ తారీకు మంగళవారం నాడు స్థానిక పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుంచి ఆర్డీఓ ఆఫీస్ వరకు ర్యాలీ జరపాల్సి ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెంలోని అన్ని అడ్డాల అధ్యక్షులు పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేశారు.

